

కామారెడ్డిలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్

# జనహోరు..

## ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష ప్రజానీకం

- సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా విన్న జనం
- గులాబీమయమైన డిగ్రీ కళాశాల మైదానం
- ఔర్ ఏక్ దక్కా.. కేసీఆర్ పక్కా..
- జయహో కేసీఆర్ అంటూ మార్మోగిన నినాదాలు

**కామారెడ్డి పట్టణం** జనసంద్రమైంది. గులాబీ జెండాలు, తోరణాలు, కేసీఆర్ కటౌట్లు, స్వాగత ఫ్లెక్సీలతో గులాబీమయమైంది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. సభకు కామారెడ్డి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్నిమండలాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించగా... జనమంతా ఉత్సాహంగా విన్నారు. పదేండ్లలో రాష్ట్రాభివృద్ధి, కామారెడ్డి జిల్లా అభివృద్ధిని గులాబీబాస్ సమగ్రంగా వివరించారు. తాను పోటీ చేయడంతో ఇక్కడి ప్రజానీకానికి జరిగే మేలును తెలపడంతో ప్రజలంతా ఒక్కసారిగా జేజేలు పలికారు. సీఎం కేసీఆర్‌కే మా మద్దతు ఉంటుందని జనమంతా చేతులెత్తి జైకొట్టారు.

### సీఎం కేసీఆర్ సభ సాగిందిలా..

- నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి బస్సులు, డీసీఎంలు, వ్యాన్లు, ద్విచక్రవాహనాల్లో జనం తరలివచ్చారు.
- మధ్యాహ్నం 12 గంటల వరకు జనంతో సభా ప్రాంగణం మొత్తం నిండి పోయింది.
- మూడు గంటలపాటు ధూంధాం కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.
- 11.57 గంటలకు ఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు సీఎం కేసీఆర్ చేరుకున్నారు.
- 12గంటలకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి స్వాగతం పలికారు.
- 12.15 గంటలకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బస్సులో ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఇంటికి చేరుకున్నారు.
- భోజనం చేసిన అనంతరం స్థానిక నాయకులతో చర్చించారు.
- మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ వేసేందుకు సీఎం కేసీఆర్ ఆర్డీవో కార్యాలయానికి తరలివెళ్లారు.
- నామినేషన్ దాఖలు అనంతరం ప్రభుత్వ విప్ ఇంటికి చేరుకున్నారు.
- 3.15గంటలకు కారులో సభా ప్రాంగణానికి చేరుకున్నారు.
- 3.18 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రారంభించారు. సుమారు 45 నిమిషాలపాటు సుదీర్ఘంగా అనేక అంశాలపై ప్రసంగిం చారు.



ప్రతిపక్షాలపై సమరం.. : గదను బహూకరిస్తున్న బీఆర్ఎస్ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి



కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో సీఎం కేసీఆర్..



ప్రజాఆశీర్వాద సభలో పాల్గొన్న ప్రజలకు విజయచిహ్నం చూపుతున్న సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్‌కు దట్టి కడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్



మాట్లాడు తున్న విప్ గంప గోవర్ధన్



యువతరం మీ వెంటే..: బైక్ ర్యాలీగా వస్తున్న కామారెడ్డి నియోజకవర్గ యువకులు



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న విప్ గంపగోవర్ధన్



జై కేసీఆర్.. జయహో కేసీఆర్ : సభా ప్రాంగణం వద్ద నినాదాలు చేస్తున్న రైతులు, యువకులు





సభా వేదికపై స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఎంపీలు కేశవరావు, బీబీపాటిల్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, రఘోత్తం రెడ్డి, కేసీఆర్ బావ వకీల్ రామారావు, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి, బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ నేతలు నిట్టు వేణుగోపాల్, జూకంటి ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు తదితరులు



ధూంధాం : సభా ప్రాంగణంలో పాటలు పాడుతున్న కళాకారులు



బస్సులో నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



జోర్ సే బోలో.. జై కేసీఆర్ : నినాదాలు చేస్తున్న యువకులు



సీఎం కేసీఆర్‌తో మంత్రి వేముల మాటామంతి



డప్పుల దరువుతో.. : డప్పులు కొడుతూ ర్యాలీగా వస్తున్న ప్రజానీకం